# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 07.12.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:45

www.vishalabharati.com


# నెరవేరిన మంత్రి కోమటిరెడ్డి కల

## లక్ష ఎకరాలకు సాగునీరు

- నేడు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభం
- సీఎం చేతుల మీదుగా నీటి విడుదల
- 17 ఏళ్ల కల నెరవేరింది
- మంత్రి కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎమోషనల్
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- 7 మండలాలకు చేకూరనున్న లబ్ధి
- త్వరలో ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ





"నల్గొండ జిల్లాలో లక్ష ఎకరాలకు నీరు అందించాలన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కల ఎట్టకేలకు నెరవేరనుంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా నేడు నల్గొండ జిల్లాలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నారు. దాంతో పాటు మెడికల్ కళాశాల భవనం, పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ముఖ్యంగా 18ఏళ్ల క్రితం సగం చేసి వదిలేసిన బ్రహ్మణవెల్లెంలోని ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయించారు వెంకట్ రెడ్డి.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మొదటిదశలో అనుకున్న మేర పనులు పూర్తవడంతో సీఎం పర్యటనలో ఆయన ద్వారా కాల్వలకు నీటి విడుదల చేయించాలని భావించారు. ఇందులో భాగంగానే అన్నీ అనుకున్నట్లు జరగడంతో కాల్వల ద్వారా నీటిని విడుదల చేయనున్నారు. దీంతో నార్కట్‌పల్లి, నల్లగొండ, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, శాలిగౌరారం, కట్టంగూరు మండలాలకు లబ్ధి చేకూరనుంది,

### మంత్రి కోమటిరెడ్డి ఎమోషనల్..

శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమోషనల్ అయ్యారు. బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి కావడంతో తన చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. అందుకు ఈ ప్రాంత రైతుల తరుపున సీఎం రేవంత్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న ఉద్దేశంతో ప్రారంభించిన బ్రాహ్మణవెల్లెంల ఉదయసముద్రం ఎత్తిపోతల పాజెక్టుకు అప్పటి సీఎం వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారని.. మళ్లీ 17 ఏళ్ల తర్వత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో ప్రాజెక్టు పూర్తిచేసుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. నా కల నిజం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అంటూ ఎమోషనల్ అయ్యారు.

### కోమటిరెడ్డి కృషి వల్లే ప్రాజెక్టు పూర్తి: మంత్రి ఉత్తమ్

అతి త్వరలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు బ్రాహ్మణ వెల్లంల ప్రారంభం చేయడం సంతోషంగా ఉందన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నేతలు ఉమ్మడి నల్లగొండ జిల్లాను, జిల్లాలోని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్ఎల్‌బీసీ కూడా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేకపోతే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు లేదని కీలక ప్రకటన చేశారు.

### బీఆర్ఎస్ హయాంలో ముందుకు సాగని పనులు..

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు 17 ఏళ్ల క్రితం బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వీటి పనులు 80శాతం మేర పూర్తయ్యాయి. ఆ తరువాత ప్రభుత్వం

..మిగతా 3 లో





# బీఆర్ఎస్ తల్లి VS కాంగ్రెస్ తల్లి

- తెలంగాణ తల్లిపై రాజకీయ రచ్చ
- కొత్త విగ్రహ నమూనా విడుదల చేసిన ప్రభుత్వం
- తెలంగాణ సంస్కృతిని నాశనం చేస్తున్నారు
- విమర్శలు గుప్పిస్తున్న కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు
- పాత విగ్రహంపై కాంగ్రెస్ నేతల ఫైర్
- దొరసానులను తలపించేలా ఉందన్న పీసీసీ చీఫ్


**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చింది. కొత్త తెలంగాణ తల్లి విగ్రహ రూపానికి సంబంధించిన నమూనాను విడుదల చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి భిన్నంగా కొత్త తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. ఎడమ చేతిలో బతుకమ్మ, కుడి చేతిలో కంకి, జొన్నలు, వరి.. మేడలో బంగారు ఆభరణాలు, తలకు కిరీటం, నడుముకు వడ్డాణంతో

..మిగతా 3 లో

# టాలీవుడ్‌పై పుష్ప దెబ్బ..

- ఇక నుంచి బెనిఫిట్ షోలు బంద్
- టికెట్ల రేట్ల పెంపు కూడా లేనట్టే..?
- పుష్ప తొక్కిసలాటలో మహిళ మృతి
- ఘటనపై సీరియస్‌గా స్పందించిన ప్రభుత్వం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన
- తలలు పట్టుకుంటున్న నిర్మాతలు



3 లో

# తనఖా లేకుండా రూ.2 లక్షల రుణం

- రైతులకు ఆర్బీఐ శుభవార్త
- ప్రకటించిన గవర్నర్ శక్తికాంతదాస్

3 లో



# కాంగ్రెస్, బీఆర్ఎస్.. డ్రామా కంపెనీలు

- వారి డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు
- తెలంగాణలో ఎగరబోయేది బీజేపీ జెండానే
- రేవంత్ రెడ్డివి చిల్లర మాటలు
- హోదా, స్థాయి మరిచి మాట్లాడుతున్నారు
- ఏడాదిలో ఏం చేశారని సంబురాలు చేస్తున్నారు
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డ్రామా కంపెనీలని చెప్పారు. ఆ రెండు పార్టీలు ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపైన బీజేపీ బహిరంగ సభ నిర్వహించనుంది. ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతున్నారు. సభాస్థలి ఏర్పాట్లను బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సహా పలువురు బీజేపీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై

..మిగతా 3 లో

# డ్రగ్స్‌సరఫరాదారుల వెన్నులో వణుకుపుట్టాలి

తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ అరికడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ రవాణాదారులు తెలంగాణ రావాలంటే భయపడాలని హెచ్చరించారు. డ్రగ్స్‌పై కాలేజీలు, స్కూళ్లలో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

- తెలంగాణకు రావాలంటేనే అదిరిపోవాలి
- పోలీసుల పేరెత్తితే నేరగాళ్లు భయపడాలి
- పైరవీలు లేకుండా విధులు నిర్వహించాలి
- గంజాయి, డ్రగ్స్ కేసులు త్వరగా పరిష్కరించాలి
- స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన కల్పించాలి
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అంబేడ్కర్ అందించిన రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు జరిపామన్నారు. పోలీసు, అగ్నిమాపక శాఖలో 15వేల మందికి నియామక పత్రాలు అందించామని తెలిపారు. పీజీలు, పీహెచ్‌డీలు చేసిన వారు కూడా కానిస్టేబుల్

..మిగతా 3 లో



# గ్రూప్–1 ఉద్యోగాలకు గ్రీన్‌సిగ్నల్


- నోటిఫికేషన్ రద్దు కుదరదు..
- పరీక్షలను వాయిదా వేయాల్సిన పనిలేదు
- తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు


3 లో

# బావర్చి బిర్యానీలో టాబ్లెట్

- హోటల్ యాజమాన్యం షాకింగ్ రిప్లై
- మండిపడుతున్న కస్టమర్లు
- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

3 లో





# ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్తత..

4 లో

- రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం
- ఆదివారానికి కార్యక్రమం వాయిదా



# మూడు రోజులు వర్షాలు

3 లో

- పలుచోట్ల ఉరుములు, మెరుపులు
- వాతావరణ శాఖ హెచ్చరిక



బహిరంగసభ
మధ్యాహ్నం 3 గంటలకు
జీవీ గూడెం, నల్గొండ.
ఛలో నల్గొండ
గత దశాబ్ధి పాలన విధ్వంసాన్ని సరిదిద్దిన..
ఏడాది ప్రజాపాలన
విజయోత్సవ సభ
7
డిసెంబర్
2024
నీళ్లు, నిధులు, నియామకాలు జరగాలంటే తెలంగాణ ఏర్పాటు కావాలని బలిదానాలు చేసుకున్న తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ..కాంగ్రెస్ పార్టీ ఒక ప్రాంతమంతా తుడుచుకుపెట్టుకుపోతుందని తెలిసినా.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన..తల్లి సోనియాగాంధీ ఆత్మీయతను గుర్తుచేసుకుంటూ..
2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా, గత పదేండ్లపాటు.. కోతల రాయుళ్లు కోటి కోతలు, లక్ష అబద్ధాలతో రాష్ట్రాన్ని భ్రమల్లో ముంచి.. 7 లక్షల కోట్ల అప్పులు చేయడమే కాకుండా.. కేంద్రంతో పేచీలు పెట్టుకొని ప్రజల్ని అభివృద్ధికి దూరం చేసి.. రాష్ట్రప్రగతిని అటకెక్కించి.. అవినీతి, అక్రమాలతో లక్షల కోట్లు మెక్కిన.. కల్వకుంట్ల కుటుంబం చెరలో బంధీ అయిన తెలంగాణను రక్షించి..
నల్లగొండ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న మూసీని శుద్ధీకరణ చేస్తూ..
బ్రహ్మణవెల్లంల ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ప్రారంభోత్సవం మరియు అడగ్గానే తిప్పర్తి, కనగల్ మండలాలకు జూనియర్ కాలేజీలను మంజూరీ చేసి నా ఆహ్వానం మేరకు బ్రహ్మణవెల్లంలకు వస్తున్న
మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
స్వాగతం - సుస్వాగతం
TELANGANA
RISING
బ్రహ్మణవెల్లంల
కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.12.2024
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com




vishalabharathi Telugu Daily

### తనఖా లేకుండా రూ.2 లక్షల రుణం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
రైతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాశుభవార్త అందించింది. రైతులు తీసుకునే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నట్లుగా వెల్లడించింది. ఎలాంటి తనఖా లేకుండా రైతులు తీసుకునే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.1.6 లక్షల నుంచి రూ.2లక్షలకు పెంచుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తి కాంతదాస్ వెల్లడించారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాల ఆధారంగా రుణపరిమితిని సవరించినట్లు చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తమ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ ఇవాళ వెల్లడించారు. ఆర్బీఐ వడ్డీ రేట్ల విషయంలోనూ కీలక ప్రకటన చేసింది. ఈసారి కూడా కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచుతున్నట్లు స్పష్టం చేసింది.

## GENERAL NEWS

# బీఆర్ఎస్ తల్లి vs కాంగ్రెస్ తల్లి



**తరువాయి భాగం**

గత తెలంగాణ తల్లి విగ్రహం ఉండేది. తాజాగా కాంగ్రెస్ సర్కార్ రూపొందించిన కొత్త తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మ తో పాటు కిరీటం, నడుముకు ఉన్న వడ్డాణం మాయం అయ్యాయి. తెలంగాణలో గ్రామాల్లో మహిళల కట్టుబొట్టు ప్రతిబింబించేలా కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించింది. ఈ నెల 9న రేవంత్ సర్కార్ అధికారికంగా సచివాలయంలో కొత్త తెలంగాణ రూపాన్ని ఆవిష్కరించనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ హాజరై.. కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ విమర్శలు, ప్రతి విమర్శలు**

తెలంగాణ తల్లి విగ్రహంపై నాటి నుంచి నేటి వరకు అనేక వివాదాస్పద చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ దొరసానుల రూపంలో ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని కాంగ్రెస్, బీజేపీ పార్టీలో విమర్శలు గుప్పించాయి. తాము అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తామని వ్యాఖ్యలు చేశాయి. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం నూతన తెలంగాణ తల్లి రూపంపై కార్యాచరణ సిద్ధం చేసింది. తాజాగా కొత్త రూపంలో ఉన్న తెలంగాణ తల్లి నమూనాను విడుదల చేసింది. అయితే.. దీనిపై కూడా ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కొత్త తెలంగాణ రూపం.. తెలంగాణ సంస్కృతికి విరుద్ధంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ గుర్తు ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందనే విమర్శలు గుప్పిస్తున్నాయి.

**మాయం తప్ప చేసిందేమిటి..?: కేటీఆర్**

ప్రభుత్వం విడుదల చేసిన విగ్రహ నమూనాపై బీఆర్ఎస్ వాదులు విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వం పై హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ తల్లి నెత్తిన కిరీటం మాయం.. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయం.. తెలంగాణ తల్లి కాళ్ల కడియాలు మాయం అని కామెంట్లు చేశారు. అలాగే తెలంగాణ రవాణా లోగోలో చార్మినార్, కాకతీయ కళాతోరణం మాయం.. తెలంగాణ రైతుల భూములు మాయం.. మూసీ నది ఒడ్డున పేదల ఇండ్లు మాయం.. అని వ్యాఖ్యానించారు. మాయం చేయడం, మోసం చేయడం మినహా ప్రజలకు చేసిందేమిటి ? ప్రజలకు ఒరిగిందేమిటి ? అని సంచలన ఆరోపణలు చేశారు.

**తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది: పీసీసీ చీఫ్**

అధికారంలోకి వస్తే తాము పెట్టనున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసివేస్తామని కేటీఆర్ అంటున్నాడని.. మీరు పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం దొరలు, దొరసానులను తలపించే విధంగా ఉందని విమర్శలు గుప్పించారు. తాము పెట్టే విగ్రహం తెలంగాణ సంస్కృతులను ప్రతిబింబిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నెరవేరిన మంత్రి కోమటిరెడ్డి కల



**తరువాయి భాగం**

మారడం, గత పదేళ్లలో ఈ పథకం చివరి దశలో పనుల్లో వేగంపెంచినా ఆశించిన ప్రయోజనం దక్కలేదు. నామమాత్రంగా పంపులు, మోటర్లు ప్రారంభించారేతప్ప పనులు ముందుకుసాగలేదు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఈ పథకం పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. ప్రాజెక్టును సందర్శించడంతో పాటు, కాల్వల పనులను వేగవంతం చేసేలా కలెక్టర్, సాగునీటి పారుదలశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు నిధులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నా్మని వెంకట్ రెడ్డి చెప్పారు.

**లక్ష ఎకరాలకు సాగునీరు..**

ఏఎమ్మార్పీ ప్రాజెక్టులో అంతర్భాగంగా చేపట్టిన బ్రాహ్మణవెల్లెంలఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కింద నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్లగొండ సమీపంలోని పానగల్‌లోని ఉదయ సముద్రం రిజర్వాయర్ నుంచి అండర్ టన్నెల్ ద్వారా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల వద్ద నిర్మించిన రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి కుడి, ఎడమకాల్వల ద్వారా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చేలా పథకాన్ని రూపొందించారు. మొదటి దశలో ఈ ప్రాజెక్టు కింద కుడి ప్రధాన కాల్వ రెండో డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 18వేల ఎకరాలకు, ఎడమ ప్రధాన కాల్వ డిస్ట్రిబ్యూటరీ2 పరిధిలో 31,390 ఎకరాలు మొత్తం 49వేల పైచిలుకు ఎకరాలకు నీరివ్వాలని నిర్ణయించారు. ప్రధాన కాల్వ కింద డిస్ట్రిబ్యూటరీ 1, కుడిప్రధాన కాల్వ కింద డిస్ట్రిబ్యూటరీ2 పనులు పూర్తిచేసేందుకు పనులుచేపట్టారు. 18.575కిలోమీటర్ల ఎడమ ప్రధాన కాల్వలో పెండింగ్ పనులు, దీని పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ1లో 18కిలోమీటర్ల కాల్వ పనుల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 12కిలోమీటర్ల కాల్వ తవ్వకం పనులు పూర్తి చేశారు. అదేవిధంగా కుడి ప్రధాన కాల్వ 25 కిలోమీటర్లలో పెండింగ్ పనులకు అవసరమైన భూసేకరణ, దీని పరిధిలో నిర్మాణంలో ఉన్న డిస్ట్రిబ్యూటరీ2 కింద 22కిలోమీటర్ల కాల్వ నిమిత్తం అవసరమైన భూసేకరణతోపాటు కాల్వల నిర్మాణం పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

సీఎం పర్యటన సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో రూ.110కోట్లతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, రూ.100కోట్లతో లతీఫసాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టపైకి ఘాట్‌రోడ్ల నిర్మాణాలకు కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ప్రజాపాలన ఉత్సవాల్లోనే యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సైతం ప్రారంభిస్తారని అనుకున్నప్పటికీ పలు కారణాల వల్ల పెండింగ్ లో ఉంచారు.

# టాలీవుడ్‌పై పుష్ప దెబ్బ..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

టాలీవుడ్‌కు గట్టి షాకిచ్చారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఇకపై రాష్ట్రవ్యాప్తంగా విడుదలయ్యే సినిమాలకు బెనిఫిట్ షోలు, మిడ్‌నైట్ షోలు రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. నైజాం ఏరియాలో ముఖ్యంగా హైదరాబాద్‌లో స్టార్ హీరోల సినిమాలు విడుదల అయ్యే సమయంలో బెనిఫిట్ షోలు, మిడ్ నైట్ షోలు, ఎర్లీ మార్నింగ్ షోలు అంటూ సందడి కనిపిస్తూ ఉంటుంది. ముఖ్యంగా కూకట్‌పల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఆ ప్రత్యేక షోలు ఎక్కువగా వేయడం మనం చూస్తూ ఉంటాం. ఇటీవల పుష్ప 2 సినిమా సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో సందర్భంగా భారీ అభిమానులు రావడంతో పాటు, అదే సమయంలో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి వివాహిత రేవతి మృతి చెందడంతో పాటు ఆమె కొడుకు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం బాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద బెనిఫిట్ షోలకు, మిడ్ నైట్ షోలకు, ఎర్లీ మార్నింగ్ షోలకు అనుమతి ఇవ్వబోమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. థియేటర్ల వద్ద తొక్కిసలాట జరగడంతో పాటు అర్ధరాత్రి, తెల్లవారుజామున పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడం వల్ల పోలీసులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది, సామాన్య జనాలు సైతం ఆ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి ప్రకటించారు.

**తలలు పట్టుకుంటున్న నిర్మాతలు..**

స్టార్ హీరోల సినిమాల మొదటి రోజు వసూళ్లు అత్యధికంగా ఉండాలి అంటే, ఓపెనింగ్స్ రికార్డులు సృష్టించాలి అంటే ముందు రోజు ప్రీమియర్‌లు, విడుదల రోజు బెనిఫిట్ షోలు, ఎర్లీ మార్నింగ్ షోలతో పాటు మిడ్ షో లు అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి. అలాంటి ప్రత్యేక షోలకు ఇకపై నైజాం ఏరియాలో అనుమతులు ఇవ్వక పోవడం వల్ల కచ్చితంగా నిర్మాతలకు పెద్ద నష్టం తప్పదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# బావర్చి బిర్యానీలో టాబ్లెట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇటీవల హైదరాబాద్ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు జరుపుతున్న దాడుల్లో పలు ప్రముఖ రెస్టారెంట్లు, హోటళ్లు కూడా పరిశుభ్రతను, ఆహార పదార్థాల నాణ్యతను పాటించకపోవడం లాంటి విషయాలు బయటపడిన విషయం తెలిసిందే. గడువు తీరిపోయిన ఆహార పదార్థాలు, అపరిశుభ్రత, కుళ్లిపోయిన మాంసాన్ని బిర్యానీ, ఇతర ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించడం లాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి. మరోవైపు, రెస్టారెంట్లు, హోటళ్లలో ఆహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే బిర్యానీల్లో బొద్దింకలు, ఇతర పురుగులు, చిన్నపాటి ప్లాస్టిక్ వస్తువులు రావడం కలకలం రేపిన విషయం తెలిసిందే. తాజాగా, హైదరాబాద్ నగరంలో బిర్యానీకి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకునే ఆర్టీసీ క్రాస్ రోడ్స్ బావర్చి హోటల్‌లో ఓ కస్టమర్‌కు వడ్డించిన బిర్యానీలో టాబ్లెట్లు రావడం సంచలనంగా మారింది. బిర్యానీలో టాబ్లెట్ రావడంతో హోటల్ యాజమాన్యాన్ని నిలదీశాడు కస్టమర్. అయితే, యాజమాన్యం కస్టమర్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా.. టాబ్లెట్ తీసేసి తినమని ఉచిత సలహా ఇచ్చింది. దీంతో సదరు కస్టమర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఈ వ్యవహారాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అయితే, హోటల్ యాజమాన్యం అతడ్ని వీడియో తీయొద్దంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆ కస్టమర్ బిర్యానీలో వచ్చిన టాబ్లెట్‌కు సంబంధించిన దృశ్యాలను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీంతో ఆ వీడియో వైరల్ అయ్యింది. ఆ దృశ్యాలను చూసిన నెటిజన్లు హోటల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారంటూ మండిపడ్డారు. సదరు హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అసలు ఆ టాబ్లెట్ ఏ ఉద్దేశంతో బిర్యానీలో వేశారో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# మూడు రోజులు వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాలను వర్షాలు వీడడం లేదు. ఈ క్రమంలో తాజాగా వాతావరణ శాఖ మరోసారి తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. వచ్చే వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండబోదని వెల్లడించింది. రాష్ట్రంలోకి కింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు, ఆగ్నేయం దిశల నుంచి వీస్తున్నట్లు పేర్కొంది. ఈక్రమంలో ఆదిలాబాద్, వికారాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, నాగర్‌కర్నూల్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక పంట కోతకు వచ్చిన సమయంలో వాతావరణ శాఖ వర్షాలపై ప్రకటన చేయడం రైతులలో ఆందోళన కలిగిస్తోంది.

# గ్రూప్–1 ఉద్యోగాలకు గ్రీన్‌సిగ్నల్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు కుదరదని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఈ గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. వివరాల్లోకెళ్తే.. గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొందరు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అలాగే.. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. గ్రూప్ 1 మెయిన్స్ వాయిదా వేయాలని హైకోర్టును కోరారు. అయితే.. అప్పుడు అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం (డిసెంబర్ 6) తీర్పు వెలువరించింది.పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ వచ్చేసినట్లయ్యింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ నిర్వహించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరిలోగా మెయిన్స్ ఫలితాలు కూడా విడుదల చేయనున్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్.. డ్రామా కంపెనీలు

**మొదటిపేజీ తరువాయి**

తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చూసిన ప్రజలు హరియాణా, మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. శాంతి నెలకొల్పాలంటే బీజేపీతోనే సాధ్యమని హరియాణా ప్రజలు నమ్మారని ఈటల రాజేందర్ తెలిపారు. చేవలేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడిస్తే సిగ్గు లేకుండా ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రలో ప్రజలు బీజేపీని గెలిపించుకోవాలనే ఉద్దేశంతో గెలిపించారని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి చెప్పారని అన్నారు. మోదీ ఎదుగుదలను అడ్డుకోవాలని, దేశం ప్రతిష్ఠను దిగజార్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఈటల రాజేందర్ తెలిపారు. తెలంగాణ గడ్డమీద ఎగరాల్సిన జెండా బీజేపీదని ప్రజల మనసులలో ఉందని చెప్పారు. ఇది ఇంటెలిజెన్స్ చేసిన సర్వేలో బయటపడిందని చెప్పుకొచ్చారు. అందరం కలిసి పనిచేసుకుందామని, నిబద్ధతతో పనిచేసి బీజేపీని గెలిపించుకుందామని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప ఏ హామీని కూడా నెరవేర్చడం లేదని అన్నారు. రేవంత్ స్థాయి మరిచి మట్లాడుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

# డ్రగ్స్‌సరఫరాదారుల వెన్నులో వణుకుపుట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

ఉద్యోగాలకు వస్తున్నారన్నారు. "సైబర్, డ్రగ్స్ రూపంలో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయి. గంజాయి, కొకైన్, హెరాయిన్.. మన రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్నాయి. యవతకు సైబర్ క్రైమ్ విభాగంలో శిక్షణ ఇవ్వాలని డీజీపీని కోరుతున్నా. టీజీ న్యాబ్‌కు డీజీపీ స్థాయి అధికారిని నియమించాం. కఠిన చర్యలు చేపట్టి గంజాయి, డ్రగ్స్‌ను అరికడుతున్నాం. డ్రగ్స్ రవాణాదారులు ఇక్కడికి రావాలంటేనే భయపడాలి. డ్రగ్స్ విష వలయం గురించి పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాలి. ప్రత్యేక శిక్షణ పొందిన వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పించాలి. పిల్లల భవిష్యత్తు గురించి పాఠశాలల యాజమాన్యాలకు బాధ్యత ఉండాలి. విద్యా సంస్థల యాజమాన్యాలతో పోలీసు కమిషనర్లు సదస్సులు నిర్వహించాలి. డ్రగ్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి 6 నెలల్లోగా తీర్పులు వచ్చేలా చూస్తాం" అని సీఎం తెలిపారు.

**హోంగార్డులకు గుడ్ న్యూస్..**

"రాష్ట్రంలో 14వేల మంది హోంగార్డులు ఉన్నారు. వారికి రోజుకు రూ.1000 వేతనం ఇస్తాం. హోంగార్డుల వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను రూ.200 చేస్తాం. మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇస్తాం. వారికి మెరుగైన సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జనవరి 1లోగా అందించేలా చర్యలు తీసుకుంటాం. పోలీసుల పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తాం. యంగ్ ఇండియా పోలీస్ స్కూలుకు 50 ఎకరాలు కేటాయించాం. హోంగార్డు నుంచి డీజీపీ వరకు ఏ హోదాలో ఉన్నా.. వారి పిల్లలు ప్రవేశం పొందవచ్చు.

**ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే అదే..**

రాష్ట్రంలో మొత్తంగా 94 వేల మంది పోలీసులు ఉన్నారు. ఎక్కడ తీవ్రవాద కార్యకలాపాలు జరిగినా మన పోలీసుల సాయం తీసుకుంటాం. పోలీసు ఉద్యోగం భావోద్వేగం.. ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచే బాధ్యత. బాధితుల పట్ల పోలీసులంతా గౌరవంగా, మర్యాదగా మెలగాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లు, కబ్జారాయుళ్లకు అండగా ఉండటం కాదు. పోలీసు పేరు వినిపిస్తే చాలు.. నేరగాళ్లు భయపడేలా ఉండాలి. కొందరు పోలీసుల తీరు కారణంగా అందరికీ చెడ్డ పేరు వస్తుంది. నేరగాళ్ల పట్ల కఠిన వైఖరి ప్రదర్శించాలి. స్టేషన్‌కు వచ్చిన ఏ ప్రజాప్రతినిధి అయినా మర్యాదగా వ్యవహరించాలి. పేదలు, సామాన్యులు, బాధితులకు పోలీసులు అండగా ఉండాలి. నేరగాళ్ల హోదా చూసి పోలీసులు వెనక్కి తగ్గొద్దు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**

ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలని టీటీఐఎఫ్ ప్రతినిధులు కోరారు. తెలంగాణ తల్లి అయిలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యకు వినతి పత్రం సమర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర భావితరాలకు తెలిసేలా సీబీఎస్ఈ, కేంద్ర సిలబస్ లో చేర్చాలని, ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆర్థికంగా చిట్యాల ఐలమ్మ వారసులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఇద్దరు ఎంపీలు కలిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న దీపాంకర్ భట్టాచార్య ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టే అంశం, ఇతర అంశాలను పార్టీ ఎంపీల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ లో ఘనంగా 18వ మహా పడిపూజ



**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సాయినగర్ కాలనీలో 18వ మహా పడిపూజ యాస రవీందర్ రెడ్డి నిర్వహించగా బ్రహ్మశ్రీ శ్రీ సత్యప్రియ గురు స్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమం పీర్జాదిగూడ,బోడుప్పల్ కార్పొరేషన్లకు చెందిన స్వాములు అదిక సంఖ్యలో పాల్గొని గణపతి హోమం,అష్టకలషాభి శేఖాలు నిర్వహించి,అయ్యప్ప నామ స్వరణం చేస్తు కన్నుల పండువగా నిర్వహించారు.

## కాంగ్రెస్ నాయకులను అభినందించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**శాలిగౌరారం, విశాలభారతి:**

మండలం కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వేముల గోపినాథ్ , శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బొల్లికొండ గణేష్ లు ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, గూని వెంకటయ్య, ఇంతియాజ్, నరిగే నర్సింహా, చింత ధనంజయ్య, బోడ అరుణ్ కుమార్, వడ్లకొండ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.





## కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**తొర్రూర్, విశాలభారతి:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిమన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనగారిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు ఆయన మనకు అందించిన రాజ్యాంగం ద్వారా మన హక్కులను కాపాడుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉపేందర్, నాగరాజు కృష్ణ,బాలాజీ రాజు, ప్రశాంత్, వెంకటేష్ యాకూబ్ మధు అనిల్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కన్వీనర్ గా కొమ్ము రాజశేఖర్

**దేవరకొండ, విశాలభారతి:**



మండలం పడమటి పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కొమ్ము రాజశేఖర్ ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ విభాగానికి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ము రాజశేఖర్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు,స్థానిక సీనియర్ న్యాయవాదులు నిమ్మకంటి గౌరీ శంకర్, మహ్మద్ ముస్తాఖ్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

▸ **రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్**

**పాలకీడు విశాలభారతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, నాయకులు, ప్రజల పక్షాన పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని పోలీసులు దౌర్జన్యంగా ఇంట్లోకి పోయి బెడ్ రూమ్ తలుపులు తెరిచి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. పాడి కౌశిక్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ఆ ఇంటి దగ్గరికి అడగడానికి వెళ్లిన టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు హరీష్ రావుని, జగదీశ్వర్ రెడ్డిని కావచ్చు,మా కార్యకర్తలను అరెస్టు చేయడానికి నిరసనగా మా పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ కు పాలకీడు మండలంలోని టిఆర్ఎస్ కార్యకర్తలను బయలుదేరుతుంటే పోలీసులు ఉదయం మా ఇండ్లకు వచ్చి మమ్మల్ని అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాంమని తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో కమిషనర్ తనిఖీలు

**మేడిపల్లి, విశాలభారతి:**

మేడిపల్లి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమీషనర్ జి. రామలింగం, పర్యవేక్షణ అధికారిగా బోడుప్పల్ జిల్లా పరిషత్ స్కూల్, ఇందిరా నగర్ మండల పరిషత్ స్కూల్ మరియు మేడిపల్లి మండల పరిషత్ స్కూల్ ల యందు పారిశుద్ధ్య స్థితులు, టాయిలెట్స్, భోజనశాల, వండిన వంటలు, రోజు వారి వంట మెనూ లను పరిశీలించడం జరిగినది. అదే విధముగా వంటల సుచి, శుభ్రత మరియు రుచి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాటశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేయాలి

▸ **ఎంఈఓకి వినతి పత్రం**

**పాలకీడు విశాలభారతి:**

మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు మినిమం పే స్కేల్ ఇవ్వాలని,అన్ని జిల్లాలలో డిసెంబర్ 6వ, తారీకు 2024 నుండి జిల్లా స్థాయి,నుండి రాష్ట్ర స్థాయి వరకు సమ్మెను నిర్వహించాలని, రాష్ట్ర,మరియు జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయి. వారి పిలుపు మేరకు పాలక వీడు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ కలిసి సమ్మె చేయాలని నిర్ణయించుకొని, పాలక వీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య కి మరియు జడ్.పి.హెచ్.ఎస్ జాన్ పహాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండ లింగయ్య సమ్మె వినతి పత్రాన్ని అందించి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని వారిని కోరారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా స్థాయి నాయకులు,కేజీబీవి సిబ్బంది, సిఆర్పిలు,పిటీఐలు, ఐఈ ఆర్ పి లు తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.



## రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

**మహబూబాబాద్, విశాలభారతి:**

ఈనెల ఎనిమిదో తారీఖున వరంగల్ జిల్లా నర్సంపేటలో జరుగు అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా న్యూ డెమోక్రసీ ఆఫీస్ లో అరుణోదయ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బద్దుల పాపన్న మాట్లాడుతూ... 1980 సంవత్సరంలో అరుణోదయ మొదటి మహాసభలు జరిగాయి. అరుణోదయ సంస్కృతిక సమైక్య ప్రధానంగా బూర్జువా భూస్వామ్య సామ్రాజ వాదుల సంస్కృతిని ధ్వంసం చేసి ప్రజా పోరాట సంస్కృతిని విప్లవ కళా సంస్కృతిలను నెలకొల్పాలని లక్ష్యంతో అరుణోదయ సంస్కృతిక సమైక్య పురుడు పోసుకుందని ఆయన అన్నారు. ఈనెల 8న నర్సంపేటలో జరుగు అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబన్న, అరుణోదయ నాయకులు తూర్పాటి లింగయ్య, తూర్పాటి వెంకన్న, గోనె భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే

**శాలిగౌరారం, విశాలభారతి :**



భారత స్వాతంత్ర సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత,దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలుపాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. అనంతరం మందుల సామేలు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగడానికి కారణం బి ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ధ్వారా ఎస్సీ.యస్.టి. బిసి మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు చేకూరి తధ్యారా అన్ని రంగాలలో ముందుకు పోవడానికి కారకులయ్యరన్నారు.అంత గొప్ప మహనీయుని,ఆయన ఆశయాలను సిద్ధంతాలను పూణికి పుచ్చుకుని నేటి యువత,దేశ ప్రజలు ముందుకు కొనసాగాలని పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, ఇంతియాజ్, చింత ధనంజయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్,తహసీల్దార్ యాదగిరి,ఎంఇఓ మందుల సైదులు,కాంగ్రెస్, ఎమ్మార్పిఎస్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ కలను నెరవేరుద్దాం

**మహబూబాబాద్ విశాలభారతి:**

సాంఘిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని భారతవని నిర్మించాలని కలన సాకారం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఉషోదయ వాకర్స్ అధ్యక్షులు పాలాభిందల మల్లయ్య అన్నారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా జూనియర్ కళాశాల మైదానంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాలబిందెల మల్లయ్య మాట్లాడుతూ కుల మత వర్గా బేధాలు లేకుండా అందరికీ సమానత్వం స్వేచ్ఛ కావాలని, ప్రజాస్వామిక హక్కులు అందరికీ ఉండేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ వాకర్ అసోసియేషన్ కోశాధికారి తండ సదానందం నల్లు సుధాకర్ రెడ్డి, దాసరి ప్రసాద్, కళ్లెం వెంకట్ రెడ్డి, కాపరబోయిన శ్రీనివాస్, ఇమ్మడి కృష్ణ మూర్తి, సామ గోవర్ధన్, ఆకుల రాజు, నక్క నాగార్జున, డాక్టర్ వీరన్న కన్న అశోక్, ముల్లంగి వెంకట్ రెడ్డి, సుంకర వెంకటేశ్వర్లు, జంగం రవి, శామ్ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్తత..

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

పంజాబ్, హర్యానా సరిహద్దులో రైతులు ఢిల్లీ చలో కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. పంటలకు కనీస మద్దతు ధరను కల్పించడంతో పాటు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఈ ఉద్యమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు శంభు సరిహద్దు నుంచి ఢిల్లీలోకి ప్రవేశించేందకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వాళ్లని అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు, రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. రైతులు బారికేడ్లు దాటుకొని మరి వెళ్లేందుకు ప్రయత్నాలు చేశారు. చివరికీ పోలీసులు రైతులను చెదరగొట్టేందుకు వాళ్లపై టియర్ గ్యాస్ను ప్రయోగించారు. ఇదిలాఉండగా.. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక ప్రకటన చేశారు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర కల్పించే కొనేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
07.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



దేవరుప్పల విశాల భారతి

డా. బీఆర్ అంబెద్కర్ వర్ధంతి సందర్భంగా దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం చౌరస్తాలో గల డా. బీఆర్ అంబెద్కర్ విగ్రహానికి యువ చైతన్య యూత్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ ప్రధాన కార్యదర్శి గుండె రమేష్, ఉపాధ్యక్షులు చింత పర్శరాములు, కోశాధికారి గుండె మహేందర్, సంయుక్త కార్యదర్శి చింత నరేందర్, యూత్ సభ్యులు చింత శేఖర్, పూర్ణచందర్, అరుణ్, సాగర్, కొమురయ్య, ఉన్నారు.



## నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని

దేవరుప్పల, విశాల భారతి

దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన అంబులెన్స్ సేవలను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసరించారని, మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ఆపద సమయంలో ఈ అంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందించడంలో గ్రోమోర్ ముందం

- కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి

నరసింహులపేట, విశాలభారతి:

మండలంల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన మన గ్రోమోర్ సెంటర్ ను కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ప్రారంభించారు. మండలకేంద్రంలో నూతన గ్రోమోర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ సంస్థ ఏర్పాటు చేసిన సిబ్బందికి ఏఓ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడంలో



గ్రోమోర్ అందుబాటులో ఉంటుందని. మండలంలోని రైతులు గ్రోమర్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. రైతులకు అందుబాటులో సరసమైన ధరలకు ఎరువులు, పురుగు మందులు ఈ సెంటర్ ద్వారా లభ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందిచాలన్న సంకల్పంతోనే నర్సింహులపేట మండలంలో నెలకొల్పేమన్నారు. రైతు సంక్షేమం కోసమే మన గ్రోమోర్ పనిచేస్తుండటంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ఏవి రాజేష్, హెచ్ఆర్ ప్రదీప్, కంపెనీ శాస్త్రవేత్త వంశీ, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ మహేష్, రిటైల్ కంట్రోలర్ వీరమల్లు, స్టోర్ మేనేజర్ అశోక్, మన గ్రోమోర్ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు మంద సురేందర్ రెడ్డి, అచ్చు నాయక్, అల్వాల నవీన్, సుంకరి కృష్ణ, కసిరెడ్డి లింగారెడ్డి, కొండ్రెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- జిల్లెల్ల రాములు

కల్వకుర్తి విశాల భారతి

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గుమ్మకొండ చిన్న రాములు ఆకస్మాతుగా మృతి చెందాడు. మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబాన్ని పరమార్శించి, మృతుని కుమారుడు జలెందేర్ కు రూ. 3వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని, అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, వైస్ చైర్మెన్ వీరెడ్డి శ్యామ్ సుంధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి, నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండబీరయ్య, డొక్కా జంగయ్య, నాప మల్లయ్య, కుమ్మరి శ్రీరాములు, ఎముక రాము, చిక్కొండ శ్రీశైలం, డొక్కా బాల్ రాజ్, గుమ్మకొండ వెంకటయ్య, ఎముక జంగయ్య, పిప్పల్ల బుచ్చయ్య, పెరుమాల్ల ఆంజనేయులు, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ప్రభాకర్, గుమ్మకొండ మల్లేష్, గుమ్మకొండ నితిన్, మొక్తాల పవన్, తోటపల్లి నర్సింహా, డొక్కా శ్రీశైలం, తోటపల్లి యశ్వంత్, గుమ్మకొండ శివ తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

- డా బి ఆర్అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి

అనంతగిరి, విశాలభారతి:

డా.బి ఆర్అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అనంతగిరి రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మురళి డా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. పూజ్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ జీ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి వ్యక్తి అని కోనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు అంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నకిరికంటి కరుణాకర్, గరిడేపల్లి రాము కొత్తపల్లి ఉపేందర్, అడ్వకేట్ దావీద్, కాసాని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ బైక్ ర్యాలీ

తొర్రూరు, విశాలభారతి:

కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో తొర్రూరు నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ఏడాది కావస్తున్నా ఈనాటికీ హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని, అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని ఎద్దేవా చేశారు. పించన్లు, నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ. 2500, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ. 12000, యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి అనేక ఉచిత హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అని తెలిపారు. ప్రజా పాలనా కాదు ఇది ముమ్మాటికీ ప్రజా కంతక పాలనా అని, 6గ్యారెంటీలు 66 మోసాలు పేరుతో బీజేపీ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జ్‌షీట్, నిరసన ర్యాలీలు, బహిరంగ సభ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈబైక్ ర్యాలీ లో బీజేపీ నాయకులు రచ్చ కుమార్, గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, కుమ్మరికుంట్ల శివ, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, గంధం రాజు, నర్కుటి ఛలపతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యావతారంలో పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి

సూర్యాపేట, విశాలభారతి



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామివారిని మత్స్యావతారంలో అలంకరించి పూజలు చేశారు. శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. అర్చకులు మాట్లాడుతూ ఆలయంలో కొలువుదీరిన లక్ష్మీనాధునికి ప్రతి శుక్రవారం విశేష పుష్పాలంకరణ ఫలాలంకరణ సేవా కార్యక్రమాలు జరుగుతాయని ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి నాడు స్వామివారి మాస కల్యాణము, ప్రతి నెల రెండో శనివారం సాయంత్రం ఏడు గంటలకు సహస్రదీపాలంకరణ సహిత ఊంజల్ (ఉయ్యాల) సేవ నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ చైర్మన్ గూగంటి రాజాబాబు రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాలకు ప్రసిద్ధి చెందిన పిల్లలమర్రి చెన్నకేశవ స్వామివారి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 16వ తేదీన ధనుర్మాస వ్రత మహోత్సవాలు ప్రారంభం అవుతున్నాయని ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు కూడా భక్తిశ్రద్ధలతో పాల్గొని నెలరోజుల పాటు జరిగే ధనుర్మాసం వత మహోత్సవాలను ఘనంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందగట్ల రాంబాబు, మంగపండ్ల మల్లికార్జున్, చెరుకుపల్లి క్రిష్టయ్య, చెరుకుపల్లి సైదమ్మ, మల్లయ్య, తూటిపల్లి జానయ్య, గంపల శంకర్, అంకంభిక్షం, మహిళా భక్తులు ముడుంబై సారిక, గూకంటి స్వరూప, గవ్వ విజయలక్ష్మి, సువర్ణ, అహల్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, విశాలభారతి:

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చౌటుప్పల మున్సిపాలిటీ లింగోజిగూడెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు దోహద పడిందని, దీనివల్ల దేశ ప్రజలందరి సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, పాలకుర్ల జంగయ్య గౌడ్, దానోజు బిక్షమాచారి, కైరంకొండ అశోక్, శ్రీశైలం, బోయ సంజీవ, కడారి ఐలయ్య, లగోని పాండు గౌడ్, పబ్బు వంశి గౌడ్, ఉదరి రంగయ్య, పర్ని శ్రీనివాసరెడ్డి, ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి, బాతరాజు శంకర్, పర్ని అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యం

- కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్
- గ్రీన్‌వర్క్స్‌బయో ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పాలిమర్స్ ఆవిష్కరణ



సికింద్రాబాద్, విశాలభారతి:

పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. గ్రీన్‌వర్క్స్‌బయో, సీఎస్ఐఆర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సహకారంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన ఉత్పత్తులను గురువారం తార్నాక ఐఐసిటీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వర్చువల్ లో మాట్లాడుతూ. పర్యావరణ సమస్యలను ఎదుర్కొనడంలో విజ్ఞాన ఆధారిత పరిష్కారాలకు ఎంతో ప్రాముఖ్యత కలదన్నారు. సీఎస్ఐఆర్ ఐఐసీటీతో గ్రీన్‌వర్క్స్ బయో సహకారం సాంకేతికత ద్వారా స్థిరమైన అభివృద్ధిని ఎలా నడిపించగలదో చూపిస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించే మా ప్రయత్నాలలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు. ప్రపంచంలోని పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి సైన్స్, టెక్నాలజీ సామర్థ్యం ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. పచ్చదనం వైపుగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడే కార్యక్రమాలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. గ్రీన్‌వర్క్స్‌బయో ఉత్పత్తులు ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా మన సామూహిక పోరాటంలో ముందడుగు అన్నారు. గ్రీన్‌వర్క్స్‌బయో డైరెక్టర్ రిషికా రెడ్డి మాట్లాడుతూ. ఈ ఉత్పత్తులు ప్రపంచ ప్లాస్టిక్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఒక ముందడుగు అన్నారు. పర్యావరణ స్పృహతో నిర్ణయాలు తీసుకునేలా ప్రజలను శక్తివంతం చేస్తాయన్నారు. సీఎస్ఐఆర్ ఐఐసీటీ సహకారంతో అభివృద్ధి చేసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలలో సానుకూల మార్పును తీసుకురావడంపై ప్రభావం చూపుతున్నామని తెలిపారు. ఈ ఆవిష్కరణ ఒక గ్రీన్ వరల్డ్ సృష్టించడంలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డా.సంగీతా రెడ్డి, డా.పద్మజ రెడ్డి, ప్రొపెసర్ శశిర్ సింహా, లు ప్రసంగించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.12.2024
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో పేలుడు




**ఎల్బీనగర్ విశాలభారతి :**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో పేలుడు సంభవించింది. 2024, డిసెంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం పీఎస్ ఆవరణలో చెత్త తగలబెడుతుంటే.. అందులోని గుర్తు తెలియని వస్తువు పేలింది. భారీగా బ్లాస్ట్ జరగడంతో శాంతమ్మ అనే స్వీపర్కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. శాంతమ్మను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి సీరియస్గా ఉన్నట్లు తెలుస్తోంది.స్టేషన్లో సీజ్ చేసి ఉంచిన జిలెటిన్ స్టిక్స్ పేలడంతోనే ఈ ఘటన జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నది.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెంచాలి
- అంబేద్కర్ స్ఫూర్తిని ప్రభుత్వాలు కొనసాగించాలి
- పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాల భారతి**
ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజార్ వద్దా ఈద్గా రోడ్ లో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగిన అంబేద్కర్ అక్కడ స్థితిగతులను పరిశీలించి దేశానికి కావలసిన భారత రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. పేదరికంలో పుట్టి వీధి దీపాల వెలుగులో ఉన్నత చదువులు చదువుకున్న అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పెగ్గెపురం నరసయ్య, కొనతం నర్సిరెడ్డి, సేవాలాల్, అయితే గాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.




# మహానీయుడు డాక్టర్ అంబేద్కర్

- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డాక్టర్ బాబాసాయి

**విశాలభారతి,హైదరాబాద్:**
మహానీయుడు డాక్టర్ బాబా సాహెబ్ బీమ్రావ్ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజక వర్గం అల్మాస్గూడ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్వర్గీయ డాక్టర్ బాబాసాయి భీంరావ్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెల్ల రమేష్ గౌడ్, బచ్చిగల నితిన్ కిషోర్ బీఎస్పీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి , మహేశ్వరం నియోజక వర్గం bsp అధ్యక్షులు బహుగుణ నాయక్, కార్యదర్శి పి రాజు, నడింపల్లి వెంకటేష్ గౌడ్ శ్రీహిల్స్ కాలనీ అధ్యక్షుడు యాదయ్య యాదవ్, బహుజన నాయకులు పాల్గొన్నారు.




# పారిశుధ్య కార్మికుల సమక్షంలో కుమార్తె పుట్టినరోజు వేడుకలు

- కార్మికులతో కలసి సహపంక్తి భోజనం చేసిన కుటుంబం

**సూర్యాపేట, విశాల భారతి**
సెలెబ్రిటీలు, విఐపిలు, బడా రాజకీయ నాయకుల సమక్షంలో పుట్టిన రోజును ఎంత ఆడంబరంగా జరుపుకుంటే అంత గొప్ప అని భావిస్తున్న నేటి సమాజంలో వినూత్న ఆలోచన చేసిన ఆ దంపతులు తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలను పారిశుధ్య కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించి వారితో కలసి కేక్ కట్ చేయించి, సహపంక్తి భోజనాలు చేసి, శాలువాతో సత్కరించి పారిశుధ్య కార్మికులు కూడా తమ కుటుంబ సభ్యులే అని చాటి చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ సమీపంలోని రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ నిర్వాహకురాలు ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్ ,తమ కుమార్తె ఐతబోయిన శరణ్య 15వ జన్మదిన వేడుకలను పారిశుధ్య కార్మికులతో కలసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఇంటిలో పారిశుధ్య కార్మికులతో కలసి సహపంక్తి భోజనాలు చేసి పారిశుధ్య కార్మికుల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమని ఇలా ఎవరు పిలవలేదని ,ఇంటికి పిలిచి తమతో పాటు కలిసి భోజనం చేసిన రాంబాబు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా పట్టణంలో పారిశుధ్య నివారణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులతో కలసి తమ కుమార్తె శరణ్య పుట్టిన రోజు వేడుకలు జరిపిన ఐతబోయిన రజిత రాంబాబుగౌడ్ దంపతులను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.



## కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసిన విద్యాధికారి

**పాలకీడు విశాలభారతి:**
మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయంను పాలకీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆకస్మికంగా సందర్శించి, బియ్యం వంటి సామగ్రి నాణ్యత పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థినుల అభ్యసనా కృత్యాలను, ఉపాధ్యాయులు పాఠాలను, బోధించే విధానాలను తెలుసుకోన్నారు.విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,కేజీబీవి లో ఉన్న స్టోర్ రూంను పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అదే విధంగా గ్రంధాలయ నిర్వహణకు పలు సూచనలు చేశారు.



## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**భీమదేవరపల్లి, విశాల భారతి**
బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని వంగర గ్రామానికి చెందిన భూనాద్రి లక్ష్మి ప్రమాదవశాత్తు మరణించారు. పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కును ముల్కనూర్ లో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డా.సుధీర్ కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండంత భరోసా అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్,నవాబు పాష, సల్పాల తిరుపతి, మార్పాటి మహేందర్ రెడ్డి, ధర్నా శ్రీనివాస్, శనిగారపు సదానందం, అశోక్, సుధాకర్, సంజివ్, రాములు, చక్రపాణి, సమ్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సేవలు మరువలేనివి

- కార్క నాగరాజు

**విశాలభారతి,కూకట్ పల్లి:**
హెచ్.ఎ.ల్ ఎస్సీఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి ని బాలానగర్ హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్.ఎ.ల్ జనరల్ మేనేజర్ రామ్మోహన్ రావు,యస్.ల్.ఆర్. డి.సి జనరల్ మేనేజర్ ప్రభుల్ మజూందర్, ముఖ్య అతిధిలు గా విచ్చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని పేద బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహానీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. రాజ్యాంగాన్ని కాపుడుకోవాల్సిన భాద్యత అందరి పై ఉందనీ నేడు భారత దేశంలో ప్రశాంతంగా నివసిస్తున్నాం అంటే అది బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ద్వారానే అందరం అనేక హక్కుల పొందుతున్నమని వారు తెలిపారు. నేడు ప్రపంచ దేశాలలో అయన జయంతి వర్ధంతులు ఘనంగా నిర్వహిస్తున్నారని దేశానికి చేసిన సేవలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమం లో చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ,సీడీ నగేష్,డీజీమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రావుట్, చీఫ్ మేనేజర్ హెచ్.ఆర్ ప్రహ్లాద్, రికగ్నైస్డ్ యూనియన్ అధ్యక్షులు వెంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయ ప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాసబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు,అన్వర్ చంద్రావునాయక్, సిబ్ఘతుల్లాహ్, వెంకటపతి, షుకూర్,కుతాడి కృష్ణా,బాబీ,వెంకటేష్,నాగార్జున,కార్మిక్ సంఘ్ నాయకులు వెంగలరావ్, సుబ్బయ్య,శ్రీధర్, జీవన్,నాగేశ్వరావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్,కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు శశి,చూడమన్, మాజీ అధ్యక్షులు వై.భాస్కర్ రావు,ఓబీసీ నాయకులు చలం,జోగారావు,సాయి, ప్రవీణ్,జయంతి, విజయశ్రీ,ధనుజయ్,కోటేశ్వరరావు,క్రాంతి ,అనిత,మహేందర్,ఈశ్వర్,కృష్ణబాబు,శ్రీనివాస్,గడ్డం రమేష్,,పురుషోత్తం,సుదర్శన్, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతిపత్రం

**కల్వకుర్తి విశాల భారతి**
ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ నాయకులు స్థానిక మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ కల్వకుర్తి నగరంలో కార్పొరేట్ విద్యసంస్థల ఒత్తిడితో ఎంతో మంది విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఏమాత్రం ఆలోచించకుండా సెలవు దినమైన ఆదివారం కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పాఠశాలలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**నూతనకల్, విశాలభారతి:**
మండల కేంద్రంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన పసుల అశోక్ యాదవ్ ని సోమ్లా తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు నాయక్ , తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మూడ్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మదార్ నాయక్, వార్డ్ నెంబర్ నాగు నాయక్ , వినోద్ నాయక్, గ్రామ సీనియర్ నాయకులు రవీందర్ పూల్ సింగ్, నాగు, శ్రీను, రామోజీ, రమేష్, లింగా నాయక్, చంప్లా, రాఖీ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
07.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


vishalabharathi Telugu Daily

## బాదితునికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం



మునుగోడు విశాల భారతి

మండల కేంద్రానికి చెందిన మేకల అనిల్ కొంతకాలంగా ఊపిరి తిత్తుల సమస్యతో బాధపడుతుండగా ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు పరామర్శించి ఆస్పత్రి వైద్య ఖర్చుల కోసం తన వంతు సహాయంగా రూ. 5000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, వనం సైదులు, దుబ్బ ప్రభాకర్, దుబ్బ రవి, పందుల ఉదయ్, పందుల లక్ష్మణ్, రావిరాల కుమారస్వామి, దొమ్మాటి లింగస్వామి, దుబ్బ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు





# గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

- హుండీ ఆదాయం రూ.28,42,481
- అన్నదానం హుండీ ఆదాయం రూ.1,61,939

పటాన్ చెరు,విశాలభారతి

పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డ నందు స్వయంభుగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు ను నిర్వహించారు. శ్రీ సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 100 రోజుల హుండీ ఆదాయం రూ.28,42,481 (ఇరవై ఎనిమిది లక్షల నలభై రెండు వేల నాలుగు వందల ఎనభై ఒక రూపాయలు), అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ.161,939 (ఒక లక్ష అరవై ఒక వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ ఎన్.లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, అయ్యప్ప పంతులు, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ స్ప్రింకర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

- చైర్మన్ యాట గీత

ఆమనగల్లు, విశాల భారతి:



ప్రజా ప్రభుత్వం 75 శాతం సబ్సిడీపై స్ప్రింకర్లు అందిస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లోని రైతులు రూ. 7,500 బ్యాంకులో చెల్లించి డిడి తీసి, రైతులు మీసేవ సెంటర్ లో దరఖాస్తు చేసుకోని సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని యాట గీత నర్సింహా తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు వినియోగించుకోవాలని అన్నారు.





# ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు

- ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్
- బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ, విశాల భారతి

బీఆర్ఎస్ చేసిన ఆర్థిక కుంభకోణాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చెస్తుందని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారుప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా భీమ్‌గల్ మండల కేంద్రంలోరైతు,మహిళా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాల గురించి వారు వివరించారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అందులో భాగంగానే భీమ్‌గల్ పట్టణంలోని మహిళల సంఘాలకు రూ.1 కోటి 80 లక్షల లోన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. భీమ్‌గల్ మున్సిపాలిటీని అభివృద్ధి చెసే బాధ్యత తీసుకుంటానని ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్ భీమ్‌గల్ తో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటు నమోదు చేసుకోవాలి

- బీఆర్ఎస్ నాయకుడు రాజారామ్ యాదవ్

బాల్కొండ, విశాల భారతి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ గా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు రాజారామ్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన భీమ్‌గల్ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లతిరుగుతూ ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, మున్సిపల్ కౌన్సిలర్ మూత లింబాద్రి, మున్సిపల్ కోప్షన్ పర్స నవీన్, రాగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కు బాబురావు నివాళి

- ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

పటాన్ చెరు,విశాలభారతి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ మాల జనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి బాబురావు నివాళులర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి బాబురావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కే.రవి, ఎస్.ప్రసాద్, రాజు, కృష్ణ, రమణ, ఎస్.సత్యనారాయణ, రాజశేఖర్, గోపాల్, బసవరాజ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# విమానాశ్రయ నిర్మాణం స్థల అనుమతికి ప్రతిపాదనలు అందలేదు

- కేంద్ర మంత్రులు మురళీధర్ మొహోల్
- రామ్మోహన్ నాయుడు

బాల్కొండ, విశాల భారతి:

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జక్రాన్ పల్లి వద్ద నిర్మించాలన్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ల నిర్మాణానికి స్థల అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. గురు వారం లోక్ సభలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అడిగిన ప్రశ్నకి ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు చోట్ల ప్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని,అందులో భాగంగా వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్, నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్టు గుర్తించిందని తెలిపారు. ఈ మూడు చోట్ల ఏర్పాట్లు నిర్మించాలంటే అబ్స్టకిల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే నిర్వహించి, కేంద్ర పౌర విమానయాన శాఖ, ఇతర రెగ్యులేటరీ చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు తీసుకోమని తెలంగాణ ప్రభుత్వానికి ఏఏఐ సూచించిందని మంత్రి పేర్కొన్నారు. ఇదే అంశంపై శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును, వారి కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యి, అనుమతుల జాప్యంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం,అందుకు స్థల అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, ఏళ్లుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్లో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ ఓఎల్ఎస్ సర్వే చేస్తే ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభమవుతాయని,రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపిన తరువాత అతి త్వరగా జక్రాన్ పల్లిలో విమానాలు దిగే ఆస్కారం ఉందన్నారు. ఏళ్లుగా సర్వే పెండింగ్లో ఉంటే గత సీఎం కెసిఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విమానాశ్రయ ఏర్పాటు అంశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవ తీసుకొని కేంద్రానికి త్వరగా ప్రతిపాదనలు పంపాలన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, విశాల భారతి

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామనికి చెందిన గుమ్మ కొండా రాములు శుక్రవారం అకస్మాత్తుగా మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య రాములమ్మకు రూ.17వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మ కొండా రాజు, చిక్కొండ ఆంజనేయులు, ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, గుమ్మ కొండా వినయ్, గుమ్మ కొండ ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

- భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
- ఆయన సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్.

మేడిపల్లి,విశాలభారతి:

తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని *తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి పురస్కరించుకొని బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్,చీరాల నరసింహ, సీసా వెంకటేష్ గౌడ్,కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ బ్రహ్మన్న గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన విశ్వం గుప్త,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సమంత యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు శంకరయ్య ,నాతి మైసయ్య, రాపోలు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు ఘన నివాళి

భీమదేవరపల్లి విశాల భారతి




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకట స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డా. సుధీర్ కుమార్, ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ సాయిబాబు, చిట్టంపల్లి ఐలయ్య, ఉస కోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, దేగల సారయ్య, రేణిగుంట్ల బిక్షపతి, మండల సురేందర్, అశోక్, సదానందం, రవీందర్, రమేష్ ,కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఏసీపి కృష్ణయ్యను పర్మర్శించిన మధుయాష్ కి గౌడ్

ఎల్బీనగర్,విశాలభారతి:

అనారోగ్యంతో ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించడం జరిగింది. వనస్థలిపురం ఏసీపి కాశీ రెడ్డి , హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ లు కూడా పరామర్శించారు.

## తొలిరోజు 294 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిన "పుష్ప 2 : ది రూల్"



బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించిన పుష్ప 2 సినిమా నేడు ప్రపంచమంతా హాట్ టాపిక్ గా మారింది. భారతదేశ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ కలెక్షన్స్ తో మరో కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటికీ 2022లో విడుదలైన ఆర్ఆర్ఆర్ మొదటి రోజు గ్రాస్ కలెక్షన్స్ 233 కోట్లు కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 ఈ రికార్డును మార్చివేసింది. మొదటి రోజే 294 గ్రాస్ కలెక్షన్స్ తో కొత్త రికార్డు సృష్టించింది. గత రికార్డులు అన్నింటినీ తిరగరాస్తూ సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాగా నిలిచింది. నైజంలో ఆర్ఆర్ఆర్ చిత్రం మొదటి రోజు 23 కోట్లు కలెక్ట్ చేయగా అల్లు అర్జున్ పుష్ప 2 చిత్రం 30 కోట్లు కలెక్ట్ చేస్తూ నైజాం రికార్డు కూడా తిరగరాస్తూ ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. అదేవిధంగా హిందీలో ఎన్నడూ లేని విధంగా టాప్ సినిమాగా రికార్డు సృష్టించింది. మొదటి రోజు 72 కోట్ల కలెక్షన్స్ తో హిందీ సినిమా చరిత్ర లోనే నూతన రికార్డ్ క్రియేట్ చేసింది.. డే వన్ రికార్డులో అల్ టైం రికార్డ్ ను క్రియేట్ చేసింది.పుష్ప 2 సినిమా బ్లాక్ బస్టర్ హిట్ మాత్రమే కాదు, తెలుగువారి కీర్తి కూడా పెంచే స్థాయిలో భారీ బ్లాక్ బుస్టర్ హిట్ కొట్టింది.

## 'జాట్' టీజర్ రిలీజ్

బాలీవుడ్ సూపర్ స్టార్ సన్నీ డియోల్ యాక్షన్‌ప్యాక్డ్ మూవీ 'జాట్' కోసం మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో ఫస్ట్ టైం కొలాబరేట్ అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచింది. టీజర్ రెండు పాత్రల మధ్య సాగే డైలాగ్ తో ప్రారంభమవుతుంది, వారిలో ఒకరు పోలీసు ఆఫీసర్. డైలాగ్ హీరో నటోరియస్ నేచర్, శత్రువులను భయ పెట్టే విధ్వంస మార్గాన్ని తెలియజేస్తోంది. విలన్స్ చేతులు, కాళ్లను గొలుసులతో కట్టి ఉంచిన సన్నీ డియోల్ క్యారెక్టర్ ఇంటెన్స్ ఇంట్రడక్షన్ ని ప్రజెంట్ చేస్తోంది. టీజర్‌లోని చాలా మూమెంట్స్ సన్నీ డియోల్ ఫిజిక్ ప్రజెన్స్, ఇంటెన్స్ క్యారెక్టర్ గురించి తెలియజేస్తున్నాయి. మ్యాసీవ్ ఫ్యాన్ ని ఉపయోగించి ఫైట్ సీక్వెన్స్ అదిరిపోయింది. రణదీప్ హుడాను మెయిన్ విలన్ గా పరిచయం చేయడంతో టీజర్ థ్రిల్లింగ్ నోట్ తో ముగిసింది. రాపిడ్‌ఫైర్ యాక్షన్, స్టన్నింగ్ విజువల్స్‌తో టీజర్ రోలర్‌కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ప్రతి సన్నివేశంతో ఆడియన్స్ ని సీట్ ఎడ్జ్ న ఉంచుతుంది. గ్లింప్స్ సూచించినట్లుగా, సన్నీ డియోల్, రణదీప్ హుడా మధ్య ఇంటెన్స్ పేస్ ఆఫ్ మెయిన్ హైలైట్‌లలో ఒకటి. దర్శకుడు గోపీచంద్ మలినేని మాస్‌అప్పీలింగ్ యాక్షన్‌ని తీయడంలో తన స్కిల్ అద్భుతంగా చూపించారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లపై నిర్మించిన ఈ సినిమా నిర్మాణ విలువలు అత్యద్భుతంగా వుంటాయి. S థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ యాక్షన్ ని ఎలివేట్ చేసింది. రిషి పంజాబీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని బ్రెత్ టేకింగ్ విజువల్ గా నిలిపింది. హార్డ్ హిట్టింగ్ డైలాగ్స్, ఎక్స్ ప్లోజివ్ యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో టీజర్ మాస్ ఫీస్ట్‌ను అందిస్తుంది.





## రెగ్యులర్ షూటింగ్‌లో రామ్ పోతినేని హీరోగా మైత్రి మూవీ మేకర్స్ సినిమా

ఉస్తాద్ రామ్ పోతినేని వెర్సటైల్ యాక్టర్. క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు డిఫరెన్స్ చూపించే హీరో. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్ ఈ రోజు విడుదల చేశారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమా హీరోగా రామ్ 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. ఈ రోజు ఆయన క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. 'మీకు సుపరిచితుడు... మీలో ఒకడు... మీ సాగర్' అంటూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు. రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే... వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నిటికి మించి రామ్ ముఖంలో నవ్వు... ఫస్ట్ లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు ఈ రోజు రెగ్యులర్ షూటింగ్ మొదలైందని దర్శక నిర్మాతలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో షూటింగ్ జరుగుతోంది.



## రష్మిక ఇద్దరు ని డామినేట్ చేసిందా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరో హీరోయిన్లుగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "పుష్ప 2: ది రూల్". ఊహించిన విధంగానే ఈ క్రేజీ సీక్వెల్ బాక్సాఫీసును రూల్ చేస్తోంది. విడుదలకు ముందే రికార్డ్ బ్రేకింగ్ నంబర్స్ సాధించిన ఈ చిత్రం.. విడుదలైన తర్వాత మరెన్నో రికార్డులను బ్రేక్ చేయడం ప్రారంభించింది. ఇక ఈ సినిమాలో బన్నీ తన యాక్టింగ్ తో మాస్ జాతర చూపించాడని, మరో నేషనల్ అవార్డ్ గ్యారంటీ అని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. రష్మిక నటనకు కూడా మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. 'పుష్ప 1' లో శ్రీవల్లి వంటి రూరల్ గర్ల్ పాత్రలో డీగ్లామర్ లుక్ లో నటించి అందర్నీ ఆశ్చర్య పరించింది రష్మిక మందన్న. ఇప్పుడు 'పుష్ప 2' మూవీలో పుష్పరాజ్ భార్యగా ఆకట్టుకుంది. ఇందులో ఆమె క్యారెక్టర్ లో చాలా డెప్త్ ఉంది. జాతర ఎపిసోడ్‌లో సిన్సియర్ పెర్ఫార్మెన్స్‌తో ఆకర్షించింది. ఈసారి కాస్త గ్లామర్ డోస్ కూడా పెంచింది. స్క్రీన్ మీద అల్లు అర్జున్ తో మంచి కెమిస్ట్రీ పంచుకుంది రష్మిక. 'పీలింగ్స్', 'సూసేకి' పాటల్లో బన్నీతో కలిసి ఆమె చేసిన డ్యాన్సులు ఆడియన్స్ ను మెప్పిస్తున్నాయి. గతేడాది డిసెంబరులో 'యానిమల్' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టింది రష్మిక. ఇప్పుడు 'పుష్ప 2' చిత్రంతో మరో ఘన విజయం సాధించి తన డిసెంబర్ సెంటిమెంటును నిలబెట్టుకుంది. రెండు సినిమాలలో గీతాంజలి, శ్రీవల్లి పాత్రల్లో తన ప్రత్యేకతను చాటుకుంది. ఒకప్పుడు ట్రోల్ చేసినవారే ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా అందరూ అభినందిస్తున్నారు. పాన్-ఇండియన్ స్టార్ డమ్ అందుకుందని అంటున్నారు. రష్మిక సైతం ఈ విజయాలతో చాలా హ్యాపీగా ఉంది. ఎక్స్ లో అందరికీ రిప్లై ఇస్తూ తన సంతోషాన్ని తెలియజేస్తోంది. రణబీర్ కపూర్, అల్లు అర్జున్ వంటి ఇద్దరు ఆల్ఫా మేల్స్ ని రష్మిక డామినేట్ చేసిందని ఓ అభిమాని ట్వీట్ చేశాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. వీరిద్దరితో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, క్రేజీగా ఉందని తెలిపింది. తాను ఇద్దరి నుంచి చాలా నేర్చుకున్నానని, వాళ్లు నిజంగా తన స్థాయిని పెంచారని చెప్పింది. ఈ ఇద్దరు మైండ్ బ్లోయింగ్ యాక్టర్స్ వల్లే నేను ఈరోజు ఇలాంటి యాక్టర్ గా మారానంటూ సమాధానమిచ్చింది. 'పుష్ప 1' సినిమాకి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకోగా.. 'పుష్ప 2' లో తన నటనకు నేషనల్ అవార్డ్ వస్తుందని రష్మిక మందన్న ఇఫీ వేదికగా ఆశాభావం వ్యక్తం చేసింది. తాజాగా ఓ నెటిజన్ ఇదే విషయాన్ని ప్రస్తావించగా.. ప్రేక్షకుల నుండి వచ్చిన ఈ ప్రేమే తనకు అతిపెద్ద అవార్డు అని తెలిపింది. ప్రస్తుతం ఈ బ్యూటీ 'సికందర్' అనే హిందీ సినిమాలో నటిస్తోంది. మురగదాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. 'ఛావా' అనే మరో హిందీ మూవీ చేస్తోంది. వీటితో పాటుగా 'కుబేర', 'రెయిన్ బో', 'ది గర్ల్ ఫ్రెండ్' వంటి మరో మూడు చిత్రాల్లో రష్మిక హీరోయిన్ గా నటిస్తోంది.



## 12న సాయి దుర్గ తేజ్ #SDT18 గ్లింప్స్ & టైటిల్ అనౌన్స్ మెంట్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ #SDT18 చేస్తున్నారు. డెబ్యూటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్ గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 12న #SDT18 టైటిల్ అనౌన్స్ మెంట్ & గ్లింప్స్ ని రిలీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన #SDT18 ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. #SDT18 లో సాయి దుర్గ తేజ్ మునుపెన్నడూ చేయని పవర్ ఫుల్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మి ఈ హైఆక్టేన్, పీరియడ్‌యాక్షన్ డ్రామాలో సాయి దుర్గ తేజ్ సరసన హీరోయిన్ గా నటిస్తోంది. సెన్సేషనల్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించనున్నారు.



## బ్లాక్ బస్టర్ డైరెక్టర్ల చేతుల మీదుగా దీపక్ సరోజ్ కొత్త చిత్రం

ఎన్నో సినిమాలలో బాల నటుడిగా అలరించి సిద్ధార్థ రాయ్ సినిమాతో హీరోగా మారి ప్రేక్షకులను అలరించాడు దీపక్ సరోజ్. ఆయన హీరోగా రొమాంటిక్ కల్ట్ లవ్ స్టోరీ జానర్ సినిమా ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీనరసింహ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. హరీష్ గదగాని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంతో తన్నీరు హరిబాబు నిర్మాతగా మారుతున్నారు. దీక్షిక, అనైరా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు, రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ రోజు అతిరధ మహారధుల సమక్షంలో ఈ చిత్రాన్ని సినిమా ఆఫీసులో వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు వేణు ఊడుగుల, ప్రదీప్ మద్దాలి, కమిటీ కుర్రాళ్ళు ఫేమ్ యదు వంశీ , క ఫేమ్ సుజిత్- సందీప్, సందీప్ సరోజ్, భరత్ పెద్దగాని, ఉదయ్ శర్మ, వంశీ చాగంటి, హైపర్ ఆది, రచ్చ రవి హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ సినిమా స్క్రిప్ట్ ని ప్రదీప్ మద్దాల, యదువంశీ అందించగా వేణు ఉడుగుల క్లాప్ కొట్టారు. సుజిత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఫస్ట్ షాట్ కి సందీప్ డైరెక్షన్ చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ "అందరికి నమస్కారమండి, ఈ పూజా కార్యక్రమం కొచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు. నా పేరు హరీష్ ఇది నా మొదటి సినిమా. కథ చెప్పగానే నిర్మాత వెంటనే మొదలుపెడదాం అన్నారు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా. ఈ కథ ఒప్పుకున్నందుకు మా హీరో దీపక్ , హీరోయిన్ అనైరా ఇద్దరికీ థాంక్స్ చెబుతున్నాను. ఇక్కడికి వచ్చిన గెస్టులు వేణు గారికి, వంశీ గారికి, సందీప్ సుజిత్ గార్లకు, ప్రదీప్ గారికి చాలా థాంక్స్. ఇది కంప్లీట్ లవ్ జానర్ సినిమా. రొమాంటిక్ కాల్ టు లవ్ స్టోరీ గా ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. జనవరిలో మొదలుపెట్టి ఏప్రిల్ లో ముగించాలని ప్లాన్ చేస్తున్నాము. ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ చాలా థాంక్స్" ఉన్నారు. హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ " గుడ్ మార్నింగ్ అందరికీ నమస్కారం నాన్నోయ్ రైలు తెమ్మన్నాను తెచ్చావా? అన్న ఆ అబ్బాయిని నేనే. సిద్ధార్థ రాయ్ సినిమాకి మంచి రిసెప్షన్ ఇచ్చారు.. నా పేరు దీపక్ సరోజ్.నాన్న రైలు డైలాగు ఎప్పుడూ ఎందుకు చెబుతానంటే.. నేను ఆ డైలాగ్ ద్వారానే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయాను. ఈ సినిమా డైరెక్టర్ హరీష్ గారు ఒక మంచి ప్రేమ కథతో వస్తున్నారు. నేను మంచి కథ కోసం చూస్తున్నప్పుడు ఈ కథ విన్నాను నేను కచ్చితంగా చెప్పాల్సిన కథ అనిపించింది. టీం కూడా చాలా మంచి టీం అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ గారు ఇప్పటివరకు ఎంత మంచి సంగీతం ఇచ్చారో మనకు తెలుసు. ఆయన నా సినిమాకి సంగీతం అందించడం నా అదృష్టం. మా నిర్మాత హరిబాబు గారు ఇది మొదటి సినిమానే అయినా ఆయన చాలా కాలం ఇక్కడ ఉంటారని నాకు అనిపించింది. సినిమా కోసం ఏమైనా చేయడానికి సిద్ధమైన నిర్మాతలతో సినిమా చేయడం చాలా బాగుంటుంది. సినిమాటోగ్రాఫర్ సురేష్ గారు ఎడిటర్ వరప్రసాద్ గారు ఇలా చెప్పకుంటూ పోతే మంచి టీం సెట్ అయింది. ఈరోజు ఇక్కడికి వచ్చిన అతిథులకు మీడియా వారికి చాలా థాంక్స్. మా పిఆర్ఓ శివ గారికి ప్రత్యేక ధన్యవాదాలు" అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.